వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 138 మంగళవారం | 28 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

## పద్మశాలీల మద్దతు బీజేపీకే..

ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానం



8లో..

# బీసీ బిడ్డలను గెలిపించండి

## రాయి ఏదో.. రత్నం ఏదో గుర్తించండి..

బీసీ మేధావులు, బీసీ విద్యావంతులు, సబ్బండ కులాల వారు ఆలోచించాలి.. బీసీ బిడ్డలైన వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ లకు అండగా నిలువాలి.. వారి విజయంలో భాగస్వాములు కావాలి.. బీసీలకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. వీళ్లిద్దరూ ఈ ప్రాంత బిడ్డలే.. వీరు ఎక్కడినుంచో వచ్చిన వాళ్లు కాదు.. అభివృద్ధిని కాంక్షించే వీరిని ఆదరించాల్సిన బాధ్యత బీసీ వర్గాలతోపాటు అందరిపై ఉంది.. వరంగల్ అభివృద్ధిలో ఈ వేగం అగొద్దు అంటే బీసీ బిడ్డలను తిరిగి అసెంబ్లీకి పంపాలంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కోరారు. కాకతీయ మెడికల్ కాలేజీ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించిన వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆకాశాన్ని ముద్దాడుతున్నట్లు 24 అంతస్థుల్లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒక్కటి చాలు వీరిద్దరిని గెలిపించేందుకు అంటూ కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. - వరంగల్ వాయిస్, వరంగల్




- అభివృద్ధికి పాటుపడుతున్న నరేందర్, వినయ్ భాస్కర్‌ను ఆశీర్వదించండి
- అభ్యర్థుల వెనకున్న పార్టీల చరిత్రనూ చూడాలి
- వరంగల్ తూర్పు, పశ్చిమ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

వివరాలు 2లో..

8లో



# ప్రచారం బంద్

## పంచుడు షురూ..

- మందు, విందులతో ఓటర్లకు గాలం
- భారీగా డబ్బుల పంపిణీ
- ఒక్కో ఓటు విలువ రూ.2వేల నుంచి రూ.3వేలు

8లో

# గులాబీ మయమైన తొర్రూరు



- వలస పక్షులను తరిమేయాలి
- భారీ ర్యాలీలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి







# బీసీ బిడ్డలను గెలిపించండి

## రాయి ఏదో.. రత్నం ఏదో గుర్తించండి..

**అభివృద్ధికి పాటుపడుతున్న నరేందర్, వినయ్ భాస్కర్‌ను ఆశీర్వదించండి**

**అభ్యర్థుల వెనకున్న పార్టీల చరిత్రనూ చూడాలి**

**వరంగల్ తూర్పు, పశ్చిమ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్**

**గులాబీమయమైన ఓరుగల్లు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ లు బీసీ బిడ్డలేనని, వారిని ఆదరించి, గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు. కాకతీయ మెడికల్ కాలేజీ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించిన వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ నేతలు తమ పార్టీ గెలిస్తే మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తెస్తం అంటున్నరు. ఇందిరమ్మ రాజ్యమంటే ఎన్‌కౌంటర్లు, ఎమర్జెన్సీలు, దోపిడీలని కేసీఆర్ ధ్వజమెత్తారు. ఇందిరమ్మ రాజ్యం అంత దరిద్రపు రాజ్యం ఇంకోటి లేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో అరాచకాలు జరిగినయ్.. 1969లో తెలంగాణ కోసం ఉద్యమించిన 400 మందిని కాల్చిచంపిన చరిత్ర వారిదన్నారు. ఎమర్జెన్సీ పెట్టి అందర్నీ జైళ్లలో పెట్టిండ్రు.. అసుంటి రాజ్యం మళ్ల గావాల్నా..అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్న తెలంగాణను ఊడగొట్టి 50 ఏండ్లు మనలను గోసపెట్టిందని ఆరోపించారు. అది సక్కగ ఉంటే ఎన్టీఆర్ పార్టీ పెట్టేవారు కాదు..కిలో రెండు రూపాయల బియ్యం ఇచ్చేవారు కాదన్నారు. సామాన్యమైన కుటుంబం నుంచి వచ్చిన దాస్యం వినయ్ భాస్కర్, ఒక లారీ డ్రైవర్ కొడుకైన నన్నపునేని నరేందర్ కు మరో మారు పట్టం కట్టాలని కేసీఆర్ కోరారు.

### లక్షన్నర ఉద్యోగాలు ఇవ్వనున్నాం..

ఆరోజు ఆజంజాహి మిల్లును కాంగ్రెస్ పార్టీ నేతలు అమ్ముకుంటే బీఆర్ఎస్ వచ్చాక కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ నిర్మిస్తున్నామని కేసీఆర్ తెలిపారు. దీని ద్వారా వరంగల్ జిల్లాలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాకే రోడ్లన్నీ విస్తరించుకున్నామని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడగానే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా నిర్ణయాలు చేశామన్నారు. ఇప్పటికే ఆటో రిక్షాలకు ట్యాక్సీ రద్దు చేసుకున్నామని, ఎన్నికల అనంతరం వెహికల్ ఫిట్ నెస్ బాధ లేకుండా పూర్తిగా రద్దు చేయనున్నామని కేసీఆర్ ప్రకటించారు.

### 24 అంతస్తుల అత్యాధునిక ఆసుపత్రి..

తెలంగాణలో రెండో అతి పెద్ద నగరమైన వరంగల్‌ను గ్యారంటీగా గొప్పగా మారుస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఆకాశాన్ని ముద్దాడుతున్నట్లుగా నగరం నడిబొడ్డున నిర్మిస్తున్న 24 అంతస్తుల అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు.
భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా నిర్మిస్తున్న ఈ అస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. గతంలో ఆదునిక వైద్యంకోసం హైదరాబాద్ పోయేవారమని, ఆస్పత్రి అందుబాటులోకి వస్తే హైదరాబాద్‌కు చెందిన వారు సైతం ఇక్కడికి వచ్చి



వైద్యం చేయించుకునే రోజులు దగ్గరలోనే రానున్నాయన్నారు.

### వెయ్యేండ్ల చరిత్ర..

తెలంగాణ చరిత్ర వైభవానికి, వెయ్యేండ్ల తెలంగాణ చరిత్రకు సాక్షీభూతంగా ఉన్న ఈ వరంగల్ వీరభూమికి తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘట్టాలకు వరంగల్ పట్టణమే వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. ఉద్యమంలో అతి భారీ బహిరంగ సభ వరంగల్ నగరంలోనే జరిగిందన్నారు. భద్రకాళీమాత ఆశీర్వాదంతో మనం తెలంగాణ సాధించుకున్నమన్నారు. అమ్మవారికి కిరీట ధారణ చేసి తాను మొక్కు కూడా చెల్లించుకున్నానని వెల్లడించారు. అన్నింటికన్నా మించి వరంగల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవం ఏందంటే.. రాష్ట్ర రాజముద్రలో కాకతీయ కళాతోరణం పెట్టడం, చెరువులు బాగు చేసుకునే కార్యక్రమానికి మిషన్ కాకతీయ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. ఇది కాకతీయ రాజులకు తెలంగాణ ప్రజలు అర్పించిన నిజమైన నివాళి అని గుర్తు చేశారు. నేను ఉద్యమాన్ని తలకెత్తుకున్న సందర్భంలో నన్ను నిండు మనసుతో ఆశీర్వదించిన ప్రజాకవి కాళోజీ, నాకు ఆ రోజు అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని నేను మనఃపూర్వకంగా స్మరించుకుంటున్నానని కేసీఆర్ ప్రకటించారు.

### బాగా ఆలోచించాలి..

50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దోపిడీ, పదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ చూడాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఓటు వేసేటప్పుడు బాగా ఆలోచించాలన్నారు. విరీరు వేసే ఓటు తెలంగాణతో పాటు వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల ఐదేండ్ల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. అలాంటి ఓటును ఆషామాషీగా వేయవద్దన్నారు. మంచి అభ్యర్థి, మంచి పార్టీకి వేయాలన్నారు. అప్పుడే మంచి జరుగుతుందన్నారు. కాబట్టి విరీ ప్రాంతాల్లో బాగా చర్చించి, మంచి పార్టీ ఏదో, మంచి అభ్యర్థి ఎవరో తేల్చుకుని ఓటేయాలని సూచించారు. నవంబర్ 30న ఎన్నికలు పూర్తయి వెంటనే అంతా అయిపోయింది అనుకోవద్దు అప్పుడే అసలు కథ మొదలవుతుందని గుర్తు చేశారు. మంచి వారిని ఎన్నుకుంటే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. లేకుంటే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ దోపిడి దారుల పాలవుతుందని హెచ్చరించారు.





# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం



**వరంగల్ వాయిస్, రేగొండ :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని, పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బలేరావు మనోహర్ రావు అన్నారు. మంగళవారం నారాయణపురం గ్రామంలో ప్రధాన విధుల్లో ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బలేరావు మనోహర్ రావు మాట్లాడాతు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.500లకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని, ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణాలు మాఫీ చేస్తామని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. అలాగే ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిర్మాణానికి 5లక్షల రూపాయలు, ఎస్సీ, ఎస్టీలకు 6లక్షల రూపాయలు అందిస్తామని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పేదల కోసం సంక్షేమ పథకాలు ఇచ్చారా లేక పార్టీ కోసం ఇచ్చారో అర్థం కాకుండా ఉన్నదని, పార్టీ కార్యకర్తలకు పథకాలు పంచడం దారుణమని అన్నారు. నియంత పాలనను అంతమొందించి పేదల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బలేరావు రామారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తకొండ సమ్మయ్య, రత్న సురేష్, రత్న సారయ్య, తనుగులు సాంబయ్య, బలెరవు అశోక్ రావు, వంకే శ్రీను, ముప్పు శ్రీను, గైకోటి రవీందర్, మెరుగు మల్లయ్య, బాలాజీ రవి, రాజు, చంద్రమౌళి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయురాలికి సన్మానం



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నర్సంపేటకు చెందిన గణిత ఉపాధ్యాయురాలు పోరండ్ల స్వాతిని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ సెక్రటరీ షఫీ ఉల్లా అభినందించారు. పోరండ్ల స్వాతి తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్ 204 స్కూళ్ల నుంచి గణిత ఒలంపియాడ్ ప్రిపరేషన్ లో నెంబర్ గా ఉంటూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలిగి తీయడం కోసం ఒలంపియాడ్ ప్రిపరేషన్ కు ప్రత్యేక పుస్తకాన్ని రచించి విద్యార్థుల భవిష్యత్తుకు అహర్నిశలు కృషి చేస్తున్నందుకు మంగళవారం సెక్రెటరీ అభినందించారు. ఈ సందర్భంగా రీజనల్ లెవెల్ కోఆర్డినేటర్ ఆర్ఎల్ సీ శ్రీపాల, పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ధర్మానికి-అధర్మానికి మధ్య యుద్ధం

### కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ధర్మానికి –అధర్మానికి మధ్య, న్యాయానికి –అన్యాయానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో ప్రజలందరూ న్యాయం, ధర్మం వైపు ఉండాలని కోరారు. రాజకీయాలకు రాకముందే ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో చేశామని, ఆదరించి ఆశీర్వదించి, గెలిపిస్తే నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణాన్ని ముందు అందులో ఉంచుతాను. రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తు మీద ఓటు వేసి గెలిపించగలరని ప్రతి ఒక్కరిని పేరు పేరునా విజ్ఞప్తి చేశారు.

## మంచి అభ్యర్థులను గెలిపించాలి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రజాసేవకు అంకితమై ప్రజా సమస్యలపై పనిచేసే మంచి అభ్యర్థులను గెలిపించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాశిబుగ్గలో ప్రజా వేదిక వరంగల్ జిల్లా కన్వీనర్ వెల్దండి దామోదర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిజాయితీగా ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేసే అభ్యర్థిని గెలిపించటం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయపడ్డారు. ప్రజలు ప్రలోభాలకు లొంగిపోకుండా పనిచేసే అభ్యర్థులను గెలిపించినప్పుడే ప్రజలకు సమస్యలపై ప్రశ్నించే హక్కు ఉంటుంది. కాబట్టి, ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఓటు వేయటం మనందరి బాధ్యతగా భావించి నవంబర్ 30న జరిగే ఎన్నికలలో పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు రమేష్, సుధాకర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల నియోజకవర్గ ఆత్మకూర్ మండల కేంద్రంలో పలు గ్రామాలలో మంగళవారం బైక్ ర్యాలీ ఇంటింటి ప్రచారం హెూరాహెూరీగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి కూతురు సునీత రెడ్డి తిరుమలగిరి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా స్థానిక సర్పంచ్ పర్వతగిరి రాజు ఆధ్వర్యంలో వందల సంఖ్యలో బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ, కమలం పార్టీ పరకాల నియోజకవర్గంలో కనుమరుగైందన్నారు. ప్రజలు ఎవరికి ఓటు వేయాలో వారి మనసులోనే ఉందని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. పది సంవత్సరాల నుంచి అభివృద్ధి ఎక్కడో అవినీతి ఏంటో ప్రజలు గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, నాయకులు రేవూరి జలంధర్ రెడ్డి, పరికరాల వాసు, మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, ఏరుకొండ రవి, భయ్యా తిరుపతి, శ్యామ్, సందీప్, బూర రాజేందర్, అల్వాల రవి, జైపాల్ రెడ్డి, పొగాకుల రాజు, పల్లాల నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి మద్దతు పలికిన పద్మశాలీలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ కు మద్దతుగా పరకాల పద్మశాలీలు మద్దతు పలికారు. మంగళవారం పరకాల పట్టణ బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ గాంధీ బీసీ వర్గాల ఆత్మబంధువు, బీసీ వర్గాల ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన పద్మశాలీల ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ కలలు కన్నా బీసీ ముఖ్యమంత్రి తెలంగాణలో బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. పరకాల నియోజకవర్గంలో బీసీలందరూ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ కు మద్దతు తెలుపుతున్నారని, అందులో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు, పద్మశాలి కుల బంధువులందరూ డాక్టర్ కాళి ప్రసాద్ ను మద్దతు పలుకుతూ భారీ మెజార్టీతో గెలిపించేందుకు ముందుకు వచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మనందరం బీసీ ఎమ్మెల్యే, బీసీ ముఖ్యమంత్రిని గెలిపించుకొని తెలంగాణ గాంధీ కలలు కన్న ఆశయాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పొరండ్ల కిషన్, పద్మశాలి సేవ సంఘం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు మంత్రి కాషయ్య, మంత్రి రాజేందర్, రేచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ సభ్యులు ధర్నా నారాయణ దాసు, నాయకులు గాజర్ల సదానందం, మంతెన సంతోష్, బలభద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అద్భుతంగా అభివృద్ధి చేస్తా..

### మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు



**వరంగల్ వాయిస్, కాటారం:** భారత రాష్ట్ర సమితి కేసీఆర్ మేనిఫెస్టోతో పాటు తన తల్లి పేరిట నెలకొల్పిన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో మరింత అద్భుతంగా అభివృద్ధి చేస్తానని మంథని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం కాటారం మండల కేంద్రమైన గారేపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పుట్ట మధు ప్రసంగించారు. మంథని నియోజకవర్గంలోని మానేరు ఇవతలి మండలాలలో అభివృద్ధి తన హయాంలోనే ఎక్కువగా జరిగిందని, రానున్న శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని పుట్ట మధు కోరారు. రోడ్లు, మంచినీటి సదుపాయం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా కృషి చేసిన విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్థానికంగా ఉండకుండా హైదరాబాదులో మకాం వేసుకొని ఈ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలోకి మాజీ నక్సలైట్లను, కర్ర స్మగ్లర్లను చేర్చుకొని పచ్చని పల్లెల్లో అశాంతిని నెలకొల్పుతున్నాడనే విషయాన్ని ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందని పుట్ట మధు అన్నారు. తను ఎమ్మెల్యే పనిచేసిన కాలంతో పాటు పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పటికీ సహెూదరి భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ ల సహకారంతో మంథని నియోజకవర్గంలోని మానేరు ఇవతలి మండలాలను అభివృద్ధి చేశామని అన్నారు. ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని, కేసీఆర్ పరిపాలనను ఆమోదించాలని ఆయన అభ్యర్థించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను సైతం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోగానే పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా పుట్ట మధు అన్నారు. కాటారం కేంద్రంగా బస్ డిపోను ఏర్పాటు చేస్తామని, బస్టాండ్లను నిర్మిస్తామని, ఫైర్ స్టేషన్లను నెలకొల్పుతామని ఇంకా ఎన్నో కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని ఆయన అన్నారు. అంతకంటే ముందు భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని ప్రసంగించారు. మంథని రహదారి నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. కాటారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీ చోట తోట జనార్ధన్, బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్, కర్రు నాగయ్య, రత్న సౌజన్య రెడ్డి, భూపెల్లి రాజు, లక్ష్మీ చౌదరి, రామిళ్ళ కిరణ్, ఐత శకుంతల, రజిత, లక్ష్మి, పంతకాని సడవలి, పలువురు వేదిక మీద ఉన్నారు.

# పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు




**వరంగల్ వాయిస్,భీమారం :** ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో నిజాయితీగా ఓటు వేస్తామని అమ్మా,నాన్న.. మీరు మాకు హామీ ఇవ్వండి! అని తల్లిదండ్రులను పిల్లలు వేడుకుంటూ, వారి నుంచి సంతకంతో కూడిన హామీ పత్రాన్ని తీసుకునే వినూత్న కార్యక్రమాన్ని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ, భారతి చారిటబుల్ ట్రస్ట్ చేపట్టింది. సోమవారం హనుమకొండ జిల్లా భీమారంలో గల కస్తూర్బా విద్యాలయంలో కస్తూర్బా విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ స్వప్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్-డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోగల, నిజాయితీ గల నాయకున్ని ఎన్నుకోవాలని, పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు అని, ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు కాపలాదారుడేనని అన్నారు. వినూత్న కార్యక్రమాన్ని తల్లిదండ్రులను ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యం చేసే కార్యక్రమంలో ప్రతి విద్యార్థి భాగస్వాములై అత్యధిక ఓటింగ్ శాతాన్ని మన జిల్లా సాధించేలా చూడాలని కోరారు. భారతి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పనిసరిగా ఓటు వేయాలని.. మాకు హామీ ఇవ్వండి అనే కరపత్రాలను అతిథులు ఆవిష్కరించి ఆయా ప్రాంతంలో గల స్కూలు విద్యార్థులకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, కస్తూర్బా విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఉపాధ్యాయ బృందం జ్యోతి, అరుణ, వినోద, మౌనిక, మమతలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ



**వరంగల్ వాయిస్, రేగొండ :** నాక్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను మంగళవారం ప్రారంభిస్తున్నట్లు ట్రైనర్ కొటం సబితా ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణను తీసుకునే మహిళలు 19 సంవత్సరాల నుంచి 45ఏళ్ల వయసు కలిగి ఇంట్లో ఎవరికైనా లేబర్ కార్డు ఉండాలన్నారు. ఈ శిక్షణ కేంద్రం రేగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ శిక్షణ 76రోజుల పాటు నిర్వహించి, ఉచిత కుట్టు మిషన్ పంపిణీ అందజేస్తామని పేర్కొన్నారు. మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కొండా సురేఖకు న్యాయవాదుల మద్దతు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా న్యాయవాదుల లీగల్ సెల్ మద్దతు కాంగ్రెస్ పార్టీకి రక్షణగా ఉంటుందని, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ న్యాయవాదుల మేనిఫెస్టోలో న్యాయవాదుల సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. పోపా రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖకు వరంగల్ బార్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు పలికిందని, అధికార పార్టీ దాడులను ఖండిస్తూ, వారికి రక్షణగా న్యాయవాదులు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ ప్రతినిధులు నల్ల మహాత్మ, పిల్లి కార్తీక్, వేముల రమేష్, సిద్ధం యుగేందర్, లాడే రమేష్, రాజు శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## దాస్యం, ఆరూరిలకు గోపా మద్దతు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హంటర్ రోడ్డులోని గౌడ హాస్టల్ భవనంలో గోపా హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాల గౌడ్ ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ రాబోయే రోజులలో కార్పొరేషన్ సీట్లలో, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులలో గౌడ కులస్తులకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. గౌడ కులస్తులకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ గౌడ కులస్తులు మద్దతుగా నిలిచి, దాస్యం వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్ లను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపా మాజీ జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ గౌడ్, గోపా హనుమకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, అంజన్న గౌడ్, గోపా, గౌడ సంఘం నాయకులు చిర్ర ఉపేందర్ గౌడ్, బండి నారాయణ గౌడ్, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు గొని సాంబయ్య గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, పోశాల కుమారస్వామి గౌడ్, టీవీ రాజు గౌడ్, గంగారపు వేణు మాధవ్ గౌడ్, గట్టు రమేష్ గౌడ్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, శ్రీపతి గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వరంగల్ వాయిస్, కాటారం:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అందజేస్తున్నామని కాటారం పీఏసీఎస్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎడ్ల సతీష్ అన్నారు. మంగళవారం నాడు మండలంలోని గంగారం విలాసాగర్ లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొని రావాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లయ్య, రాజు, బాపు, లచ్చయ్య, తిరుపతి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలను వంచిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీసీలతో సహా అన్ని వర్గాల ప్రజలను వంచించిన బీజేపీ,బీఆర్ ఎస్ లను శాసనసభ ఎన్నికలలో ఓడించి బుద్ధి చెప్పాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బీసీ కుల గణన చేపట్టకుండా, పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టకుండా మోడీ బీసీలకు తీరని అన్యాయం చేశారన్నారు. మతవాద నియంతృత్వ విధానాలతో కార్పొరేట్ శక్తులకు భూస్వామ్య దోపిడీ వర్గాలకు ఊడిగం చేస్తూ సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ ప్రజాకంఠక పాలన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులకు చరమగీతం పాడాలన్నారు. మోడీ కేసీఆర్ ప్రభుత్వాల విధానాలతో అవినీతి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆర్థిక అసమానతలు అంతులేకుండా పెరిగాయని, బడుగు బలహీన వర్గాలపై మహిళలపై మైనార్టీలపై దాడులు నిత్య కృత్యమైనాయని ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందన్నారు. దళిత గిరిజనులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, యువతకు ఉద్యోగాలు, దళిత బంధు, బీసీ బంధు, గిరిజన బంధు, గృహలక్ష్మి పథకాలన్నీ కాగితాల పైనేవున్నాయని, విద్య, వైద్య సౌకర్యాలు కరువైనాయన్నారు. నాటి దొరల గడీల పాలనను తలపిస్తున్న పాలకులకు గుణపాఠం చెప్పేందుకు డబ్బు, మద్యం,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సీపీఐ, సీపీఎం, తెలంగాణ జనసభ, బీసీ సంఘాలతో పాటు వివిధ ప్రజా సంఘాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు చైతన్యంతో ముందుకు రావాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి




**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని పరకాల రూరల్ సీఐ మల్లేష్ అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరు వ్యక్తిగత దూషణలు చేసిన, సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే డయల్ 100కు కాల్ చేసిన, స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు డబ్బులు, మద్యం పంపిణీ చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వద్ద నలుగురికి మించి గుమికూడి ఉండవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రం నుంచి 200మీటర్ల దూరంలో రాజకీయ నాయకులు బూత్ ఏర్పాటు చేసుకోవడానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలలో ఎవరికైనా ఏ సమస్య తలెత్తిన పోలీసులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, వ్యక్తిగత దాడులకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కేసీఆర్ సభకు భారీగా తరలిన కార్యకర్తలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేఎంసీలో మంగళవారం జరిగిన కేసీఆర్ సభకు 42వ డివిజన్ నుంచి 3000మందితో ర్యాలీగా వెళ్లే కార్యకర్తలు, ప్రజల వాహనాలను డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల భారీ ర్యాలీ..



కాకతీయ మెడికల్ కాలేజీలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు 29డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాచర్ల రాము ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ముప్పు సతీష్, గుడిబైన శ్రీనివాస్లు, నక్క జ్యోతి, అలువాల జయరాజు, రాడపాక కుమార్, వంగూరి వెంకటేశ్వర్లు, మహమ్మద్ జలీల్, ప మహమ్మద్ గౌస్, మహమ్మద్ పర్ దిన్, సింగారపు వంశీ, రాచర్ల లక్ష్మణ్, కీర్తి నాగరాజు, పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని సిద్ధార్థ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిద్ధార్థ హైస్కూల్ లో విద్యార్థులకు రెండు రోజుల పాటు నిర్వహించే స్పోర్ట్స్ డే ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువులతో పాటు క్రీడలు అవసరమే అన్నారు. ఈ కార్యక్రమంలో మేడి రమేష్ గౌడ్, పీఈటీలు పొన్నం రమేష్, ఆరే రాజు, అల్లం నేని రవి తదితరులు పాల్గొన్నారు.

## నాయిని సతీమణి నీలిమ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం 62వ డివిజన్ లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో రైహమత్ నగర్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని నీలిమ ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రజలతో మమేకమై నాయిని రాజేందర్ రెడ్డి చేతి గుర్తు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జక్కుల రమా, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, బూత్ ఇంచార్జి కటుకూరు ప్రశాంత్, కటుకూరు రేవంత్, మహిళలు, డివిజన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు సంక్షేమ పథకాలే వెన్ను దన్ను



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ బాబు చిగురుమామిడి మండలాని, సైదాపూర్ మండలానికి సాగునీరు అందించారని, అక్కన్నపేట మండలంలో గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం చేశారని, హుస్నాబాద్ లో మాత శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మౌలిక సదుపాలతో పాటు అభివృద్ధి పనులు చేసిండు, కాబట్టే హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులు, యువకులు, మహిళలు, విద్యార్థులు నవంబర్ 30న గురువారం కారు గుర్తుపై ఓటు వేసి ఆయన్నిభారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని భీమదేవరపల్లి మండల యువత అధ్యక్షుడు ఎర్రోజు వినయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శివలింగానికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు దీపాలతో డమరుకం ఆకృతి, ఆలయాన్ని దీపాల కాంతులతో ఏర్పాటు చేశారు. కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయ విశిష్టతను అర్చకులు అనుదీప్ శర్మ సిపికి వివరించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం చేశారు. పరకాల రూరల్ సీఐ మల్లేష్ సిపిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్, సిబ్బంది, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పరకాలలో బీజేపీ గెలుపు తథ్యం



**వరంగల్ వాయిస్, పరకాల :** గీసుగొండ మండలంలో భారీ బైక్ ర్యాలీని మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని మొత్తం 20గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించగా ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని, ఇది బీజేపీ గెలుపునకు శుభ సూచకంగా కనబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ బైక్ ర్యాలీ గీసుగొండ నుంచి మొదలుపెట్టి మళ్లీ గీసుకొండలో ముగింపు చేయడం జరిగింది. ర్యాలీ మధ్యలో పరకాల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు కూడా పాల్గొని కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, పరకాల కన్వీనర్ ముల్క ప్రసాద్, ప్రధాన కార్యదర్శిలు మరిపూడి శ్రీనివాస్, కొంగర రవి, మండల సోషల్ మీడియా నాగరాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగుల యుగేందర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు అఖిల్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అల్లం కేదారి, డాక్టర్ రాజిరెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా పరకాల ప్రజలకు ఉచిత వైద్యం

### బీజేపీ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల ప్రాంత ప్రజలకు గార్డియన్స్ ఆస్పత్రిలో పార్టీలకతీతంగా ఉచిత వైద్య సేవలు అందిస్తానని విలేకరుల సాక్షిగా పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు వాగ్దానం చేశారు. మంగళవారం పరకాల బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి పరకాలకు అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మా రెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు. పరకాల ప్రాంత ప్రజలకు పార్టీలకు అతీతంగా ఆధార్ కార్డుతోనే పదివేల నుంచి 10లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తానని వాగ్దానం చేశారు. పరకాల ప్రాంతంలో ప్రజలందరూ బీజేపీని ఆదరిస్తున్నారని, వారు చూపెడుతున్న ఆదరాభిమానాలకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని అన్నారు. పరకాల ప్రజల చిరకాల వాంఛ అమరవీరుల జిల్లాకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని, ప్రతి ఒక్కరు బీజేపీ, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి బీసీ బిడ్డను అసెంబ్లీకి పంపాలని కోరారు. పరకాలలో గత పది సంవత్సరాల నుంచి ప్రజలను మోసం చేస్తున్న ధర్మారెడ్డిని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని, అలాగే కాంగ్రెస్ పార్టీ వ్యక్తి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది అక్కడ ప్రజలను మోసం చేశారని, అదే వ్యక్తి మళ్ళీ ఒకసారి పరకాలకు వచ్చారని, అలాంటి వ్యక్తిని పరకాల ప్రజలు నమ్మట్లేదని పరకాల ప్రజలందరూ బీజేపీ వైపే ఉండి భారీ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ పరకాలలో అణిచివేత గురైన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులందరూ బీజేపీని బలపరచాలని కోరారు. పార్టీ కండువాలు కప్పుకోకుండా బీజేపీ పార్టీకి పూర్తి మద్దతిస్తున్న ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కు ఓటు వేసే ప్రసక్తి లేదని ప్రజలందరూ ముక్తకంఠంతో చెప్తున్నారని, 100 శాతం ఏకపక్షంగా బీజేపీకి ఓట్లు వేసి డాక్టర్ కాళీ ప్రసాద్ ను గెలిపిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు బాసాని సోమరాజు, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, మాజీ కౌన్సిలర్ బండి రాణి రవి, సీనియర్ నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, బలబద్ర రాజు, మాజీ వార్డు సభ్యులు దార్న నారాయణదాసు, సీనియర్ నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి

### ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి



వరంగల్ వాయిస్, పరకాల : చల్లా ధర్మారెడ్డిని మరోసారి గెలిపిస్తే పరకాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. మంగళవారం గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జ్యోతికి గ్రామ మహిళలు, ప్రజలు మంగళహారతులతో, గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ అరవయ్యేండ్ల పాలనలో కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దోచుకున్నారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, గ్యారెంటీల పేరు చెప్పి ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ 24గంటల కరెంట్ వద్దంటున్నద్దని, ధరణిని ఎత్తివేస్తామంటున్నదని, ఆ పార్టీకి ఓటేస్తే రైతు బతుకులు ఆగమేనన్నారు. గ్రామాలలో తప్పుడు ప్రచారాలు చేస్తూ మోసపూరిత మాటలు చెబుతున్నా కాంగ్రెస్, బీజేపీ నాయకులను ఓటు రూపంలో సరైన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకొస్తాయని అన్నారు. పదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో విజయం అందించాలని కోరారు. అంతకు ముందు గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు తరలిన నేతలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** పట్టణంలోని 47వ డివిజన్ 147వ బూత్ కెప్టెన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 200మంది ప్రజా ఆశీర్వాద సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం ప్రజలు ప్రతి ఒక్కరూ చేతన్యవంతులై కారు గుర్తుకే మేమున్నామంటూ బీఆర్ఎస్ పార్టీకి అండదండలు అందిస్తామని మూకుమ్మడిగా ప్రతి సంఘాలు విచ్చేసి ఏకగ్రీవ తీర్మానాలతో పాటు మేము సైతం కారు గుర్తుకే అంటూ యువజన ఓటర్లు, కొత్త ఓటర్లు కూడా కారుకు సై అంటూ కదం తొక్కుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ గబ్బెట కరుణ్, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజ్, డివిజన్ ఇంచార్జ్ బోడా దశరథం, పసునూరి మనోహర్, కంపెల్లి లక్ష్మణ్, కొంకటి శరత్, ఎనగందుల మాలతి, కాలేశ్వరం రేణుక, నాయిని విజయ, కొండేటి మంజుల, గాజుల విజయ్, కొంకటి శరత్, రామగిరి రామచందర్, హేమంత్, రాజు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలి

### ఎస్సై తోట మహేందర్



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై తోట మహేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిద్ధార్థ గురుకుల పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్ లో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై హెల్మెట్ ను చూపిస్తూ అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ను ధరించాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు హెల్మెట్ ప్రాముఖ్యత తెలియజేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పై పాట రూపంలో ప్రదర్శన నిర్వహించారు. అలాగే విద్యార్థులు మాక్ పోలింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ అండేం కరుణాకర్ రెడ్డి, మేడి రమేష్ గౌడ్, జున్నుతుల కవిత, బొజ్జ స్వప్న, కుండె రోజా, పి.కవిత, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# గుండాలకు పరకాలలో చోటు లేదు

## బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వేలాది సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గానికి ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామన్నారు. పరకాల ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ను సిఎం కేసీఆర్ సహకారంతో సాధించుకున్నామని తెలిపారు. దేశంలో అతిపెద్ద వస్త్ర పరిశ్రమను మన పరకాల నియోజక వర్గంలో ఏర్పాటుచేసుకుని సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించు కోనున్నట్లు తెలిపారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మన తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవన్నారు. వారి పాలన చేస్తున్న రాష్ట్రాలలో రూ.600 కంటే ఎక్కువ పెన్షన్ ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్తున్న దొంగ గ్యారెంటీలను ప్రజలు నమ్మరని అన్నారు. బాండ్ పేపర్, దొంగ ప్రమాణాలు చేసిన నమ్మే రోజులు పోయాయని తెలిపారు. సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3000 పెన్షన్ ఇస్తూనే ముందు రోజుల్లో 5000 అందిస్తామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో రైతు బంధు లేదు మన రాష్ట్రంలో తప్ప అన్నారు. రైతులకు భరోసా కల్పిస్తూ వారికి అండగా నిలిచి పంట పెట్టుబడి సహాయం అందిస్తున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5లక్షల రూపాయల బీమా, తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తామన్నారు. దళిత బంధు విషయంలో ప్రతిపక్ష పార్టీల మాటలు విని ఆందోళన పడొద్దని, విడతల వారికి అందరికీ దళిత బంధు వర్తింప చేస్తామని తెలిపారు. డిసెంబర్ 15న ప్రారంభించనున్న కైటెక్స్ కంపెనీ లో 11,000 ఉద్యోగాలు ఇస్తున్నామని ఇందులో మహిళలకు, యువతకు ప్రధాన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. యువత భవిష్యత్ కు బాటలు వేస్తానని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లో ఓట్ల కోసం వస్తే తెలంగాణకు ఏమి చేసారో చెప్పాలని నిలదీయాలని అన్నారు. రేవూరి గుండాలను వెనక పెట్టుకొని తిరుగుతున్నాడని ఆరోపించారు. మరోసారి ఆశీర్వదించండి నియోజకవర్గానికి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామం నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో చోటు లేదని, డిసెంబర్ 3న ప్రజల తీర్పు బయటకు వస్తుందని, ప్రజలు అభివృద్ధి వైపు ఉంటారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కోడేపాక సదయ్య (కాంగ్రెస్ పార్టీ (గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు), కోడేపాక శ్రీధర్, కొడేపాక కిషన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బహిరంగ సభ విజయవంతం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలో మంగళవారం బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభ భారీ బహిరంగసభ మహబూబాబాద్ రోడ్ లో గల గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ సభలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, జిల్లా ఇంఛార్జిలు యాప సీతయ్య, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, చీకటి మహేష్, అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, పల్లె కుమార్, కొలుపుల శంకర్ ,రంగు రాములు, దుబ్బ రాజశేఖర్, దొంగరి మహేందర్, రచ్చ కుమార్, సాయిని ఝాన్, రచ్చ కుమార్, సోమన్న, నరేందర్, సృజన్, రవిబాబు, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, నవీన్ పాల్గొన్నారు.

## చల్లా ధర్మారెడ్డికి దివ్యాంగుల సంపూర్ణ మద్దతు




**వరంగల్ వాయిస్, పరకాల :** దివ్యాంగుల సంక్షేమానికి దేశంలో ఎక్కడ లేని విధంగా అధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగుల పింఛన్ ను 6 వేలకు పెంచి దివ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా బలోపేతానికి కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని బలపరచాలని, పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు పిలుపు ఇచ్చారు. మంగళవారం పరకాలలోని బీఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో ఎన్ పీఆర్ డీ ఇండియా జిల్లా అధ్యక్షుడు సూదమల్ల ప్రశాంత్ అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎన్ పీఆర్ డీ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ సంచలనాత్మక నిర్ణయం తీసుకొని పింఛన్ రూ. 6 వేల పెంపు మేనిఫెస్టోలో ప్రకటించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని గెలిపించుకోవడం ద్వారానే దివ్యాంగుల సంక్షేమానికి మరింత దోహదం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర మండల అధ్యక్షుడు బొల్లారం సంజీవ, గూడ కొమురయ్య, పెండేల భిక్షపతి, జన్ను నర్సయ్య, డాక్టర్.శ్యాం ప్రసాద్, ఈర్ల కుమార్, పోరండ్ల మహేశ్వర్, బట్టి లోకేష్, కొడపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా నిలవండి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు గండ్ర వెంకట రమణా రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి తెలంగాణాలో పెద్ద నగరాల్లో ఒకటిగా అభివృద్ధి సాధించాలంటే ఎవర్ని ఎన్నుకోవాలి..?, మన భూపాలపల్లి రాబోయే అయిదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన నగరాలకు ధీటుగా అభివృద్ధి పరంగా ఎదిగే అవకాశాలున్నాయి. అందుకోసం భూపాలపల్లి నగరంతో పాటూ నియోజకవర్గం అభివృద్ధి కోసం, మనం ఎన్నుకునే ప్రజాప్రతినిధే చాలా కీలకమన్నారు. .. ఇప్పటివరకు భూపాలపల్లి ఎమ్మెల్యేగా తన హాయాంలో ఎంతమేరకు భూపాలపల్లిని అభివృద్ధి చేశానో ఒక్కసారి ఆలోచించండని కోరారు. ప్రతి గడపకు సంక్షేమం, ప్రతి గ్రామంలో అభివృద్ధి కోసం, నిరంతర ప్రగతి పరుగుల కోసం మాయమాటలు నమ్మి మోసపోకుండా మరోసారి నవంబర్ 30న బ్యాలెట్ బాక్స్ లో సీరియల్ నెంబర్ 3 కారు గుర్తుపై ఓటేసి భూపాలపల్లి ప్రజలకు సేవచేసుకునే అవకాశం కోసం నన్ను మరోసారి దీవించండని ఆయన ప్రజలను అభ్యర్థించారు.

## వంద రోజుల్లో గ్యారెంటీ పథకాల అమలు

### మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజల్లో విశ్వాసం నెలకొందని, అధికారం చేపట్టిన 100రోజుల్లో గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ అన్నారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారులో గుడిసెలు వేసుకున్న ప్రాంతం నుంచి గుడిసె వాసులతో కలిసి శాయంపేట అంబేద్కర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావును గెలిపించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్, యూత్ మండల అధ్యక్షుడు డీజే నాగరాజు, చింతల రవిపాల్, మారపల్లి బుజ్జన్న, కట్టయ్య, రాజు, బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, రవి, మార్కండేయ, వెంకటరమణ, సాదిక్, రఫీ, సీపీఐ నాయకులు బత్తిని సదానందం, అశోక్, మహిళలు పాల్గొన్నారు.

# నాకు మొదటి సారి టికెట్ ఇప్పించింది మర్రి చెన్నారెడ్డి

## ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** నాకు మొదటి సారి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించింది మర్రి చెన్నారెడ్డి అని డోర్నకల్ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మండలంలోని ఎడ్జెర్ల, గుర్రప్ప తండా, లచ్య తండా, బాల్ని, తండాధర్మరం, ఉల్లేపల్లి గ్రామాల్లో రెడ్యానాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎడ్జుర్ల గ్రామంలో ఆయన మాట్లాడుతూ సోమవారం మరిపెడలో జరిగిన కాంగ్రెస్ మీటింగ్ లో సురేందర్ రెడ్డి తనకు మొదటిసారి టికెట్ ఇప్పిచ్చారని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రామ సహాయం నాకు చేసిన సహాయం ఏమీ లేదన్నారు. నాకు మొదటిసారి టికెట్ ఇచ్చింది మర్రి చెన్నారెడ్డి అని, రెండవసారి టికెట్ ఇచ్చింది పీవీ నర్సింహారావు అని వివరించారు. ఇదే గ్రామంలో ఆర్ సురేందర్ రెడ్డి ఓ మీటింగ్ పెట్టి నన్ను ఓడించాలని చూశారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన నన్ను మీరంతా కలిసి గెలిపించారన్నారు. ఇప్పుడు ఆర్ సురేందర్ రెడ్డికి సూర్యాపేట నుంచి వచ్చిన వ్యక్తి కావాలంటా ఇక్కడ పుట్టిన నేను వద్దంట ఇదెక్కడి న్యాయం, మీరు ఒక్కసారి ఆలోచించాలన్నారు. నేను ఆ పెద్ద మనిషిని ఏమి అన లేదన్నారు. ఆయన గురించి చెప్పాలంటే ఓ పుస్తకమే రాయొచ్చున్నారు. మీ ఆశీర్వాదంతో మళ్లీ ఖచ్చితంగా గెలుస్తానని నియోజకవర్గ ప్రజలకు సేవచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్ట మధు గెలుపునకు ప్రత్యేక పూజలు

**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని లక్ష్మీదేవి ఆలయంలో, హనుమాన్ దేవాలయంలో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు భారీ మెజారిటీతో గెలవాలని బీఆర్ఎస్ పార్టీ మహాదేవ పూర్ మండల మహిళా మాజీ అధ్యక్షురాలు అన్నమనేనీ అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కాంతారా సీక్వెల్‌లో ప్రముఖ నటులు




'కాంతార' సినిమాతో టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగ్రా నిలిచాడు కన్నడ యాక్టర్ రిషబ్ శెట్టి. ఈ టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తెరకెక్కించిన కాంతార బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. కాగా ఇప్పుడు రిషబ్ శెట్టి దర్శకత్వంలో కాంతార ప్రీక్వెల్?గా వస్తుంది 'కాంతార చాప్టర్ -1. కాంతార చాప్టర్ 1 ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్ కూడా విడుదల చేసింది. కాంతారను మించిన విజువల్స్ బాక్సాఫీస్ వద్ద మోత మోగించడం ఖాయమని టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు రిషబ్ శెట్టి.తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రంలో వివిధ ఇండస్ట్రీల నుంచి 15 మంది పాపులర్ యాక్టర్లు కనిపించబోతున్నారన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు లోను చేస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌కు ఏ మాత్రం తగ్గకుండా ఉండేలా టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ నుంచి 15 మంది యాక్టర్లను తీసుకోబోతున్నారట. ఒకవేళ ఇదే నిజమైతే కాంతార చాప్టర్ 1 ఘనవిజయం సాధించడం ఖాయమైపోయినట్టేనంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ప్రస్తుతానికి ఇది గాసిప్ మాత్రమే అయినా ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు సినీ జనాలు. తొలిపార్టును రూ.16 కోట్లలోపే తెరకెక్కించిన రిషబ్ శెట్టి.. ప్రీక్వెల్ కోసం రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. రిషబ్ శెట్టి టీం ఒక్క ప్రీ ప్రొడక్షన్ కోసమే రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు జోరుగా టాక్ నడుస్తోంది. హాళంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజనీష్ లోకనాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు. మొత్తానికి విడుదలకు ముందే కొత్త కొత్త అప్‌డేట్స్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది కాంతార చాప్టర్ 1.

## రష్మిక ప్రధాన పాత్రలో
# ది గర్ల్ ఫ్రెండ్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించబోతోన్న చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంటే ఈ సినిమాపై సినీ ప్రియుల్లో ఆసక్తిని కలిగించింది. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రాన్ని 'చి.ల.సౌ, మన్మథుడు 2' చిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుతున్న రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్నారు. విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మాతలు. ఈ సినిమా తాజాగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. చిత్ర ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ నివ్వగా, డైరెక్టర్ మారుతి కెమెరా స్విచ్ఛాన్ చేశారు. 'బేబి' సినిమాతో సంచలనాన్ని క్రియేట్ చేసిన డైరెక్టర్ సాయి రాజేష్ ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. వైవిధ్యమైన ప్రేమ కథతో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. మేకర్స్ ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రజంట్ ట్రెండ్‌కి కావాల్సిన అన్ని అంశాలతో ఈ సినిమా తెరకెక్కుతోందని, సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని తెలిపారు.





# ఇదే మొదటిసారి
## ఆ సమయంలో నరాలు లాగేసేవి..

రాశీఖన్నా.. భాషతో సంబంధం లేకుండా వచ్చిన అవకాశాల్ని అందుకుంటూ కథానాయికగా కొనసాగు తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు హిందీ చిత్రాలు, రెండు తమిళ చిత్రాలు ఉన్నాయి. అయితే తెలుగు తెరపై కనిపించి రెండేళ్లు కావొస్తుంది. ఈ నెల 30న ఆమె పుట్టినరోజు సందర్భంగా ఇన్ స్టాగ్రామ్ వేదికగా అభిమానులు, సన్నిహితులతో సరదాగా ముచ్చటించింది. 'తెలుగు సినిమా ఎప్పుడూ' అంటూ రాశీఖన్నాపై ప్రశ్నల వర్షం కురిపించారు అభిమానులు.ప్రస్తుతం ఆమె విక్రమ్ మాస్సేకి జోడీగా 'టీఎంఈ'లో నటిస్తోంది. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఈ సందర్భంగా చిత్రీకరణ అనుభవం, దర్శకుడు, సహనటులు ప్రోత్సహించిన తీరును వివరిస్తూ సోమవారం తన ఇన్ స్టాగ్రామ్‌లో ఓ ఉద్వేగభరితమైన పోస్టును పెట్టింది. దర్శకుడు, హీరోలతో కలిసి ఉన్న ఓ ఫొటోను ముక్కలైన హృదయం ఎమోజీని జోడించి పోస్ట్ చేసింది. నా హృదయానికి ఎంతో దగ్గరైన 'టీఎంఈ' చిత్ర షూటింగ్ పూర్తైంది. ఇందులో నాది విచిత్రమైన పాత్ర. ఊహకందని మలుపు లుండే ఓ అందమైన పాత్ర. కెమెరా ముందుకొచ్చినప్పుడు, ఆ పాత్రలో లీనమైనప్పుడు నా నరాలు లాగేసేవి. నాలో తుఫాను చెలరేగేది. కొన్ని సందర్భాల్లో మానసికంగా ఆ ప్రభావం నుంచి తేరుకోలేక పోయేదాన్ని. అంత బలంగా, ప్రభావితంగా ఉంటుందా పాత్ర. ఆ సమయంలో విక్రమ్ నాకు అండగా ఉన్నాడు. నటనలతో మెలకువలు చెప్పాడు. దర్శకుడైతే ప్రతి దశలో, ప్రతి సన్నివేశంలో నన్ను పాత్రలోకి పరకాయప్రవేశం చేసేలా చూశారు. ఈ ఉద్విగ్నత అనుభవాలను మీతో పంచుకోకుండా ఉండలేకపోతున్నా. ఇలాంటి భావన కలగడం ఇదే మొదటిసారి అని అన్నారు. ప్రస్తుతం రాశీఖన్నా తమిళంలో ఆరణ్మనై-4, మేధావి, హిందీలో యోధ, టీఎంఈ చిత్రాలతో బిజీగా ఉంది. ఈ నెల 30న పుట్టినరోజు సందర్భంగా అడ్వాన్స్ శుభాకాంక్షలు చెబుతున్నారు అభిమానులు.

# 37 ఏళ్ల తర్వాత
## లేడీస్ టైలర్ జంటతో ..



రూపేష్ కథానాయకుడిగా నిర్మిస్తున్న సినిమా 'షష్టిపూర్తి'లో రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్నారు. క్లాసిక్ ఫిల్మ్ 'లేడీస్ టైలర్' విడుదలైన 37 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్ష సింగ్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రాన్ని పవన్ ప్రభ దర్శకత్వంలో రూపేష్ చౌదరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ 80 శాతం పూర్తి అయినట్లుగా మేకర్స్ తెలిపారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఈ సినిమా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ విడుదల అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. లుక్ చాలా బావుందని, దర్శకుడు పవన్ ప్రభకు ఇది తొలి చిత్రమైనప్పటికీ చక్కగా డిజైన్ చేశారని, సినిమా ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ.. పిల్లలు ఎవరైనా తమ తల్లిదండ్రుల పెళ్లి చూడలేరు. షష్టిపూర్తి ద్వారా ఆ లోటు తీర్చుకునే అవకాశాన్ని భగవంతుడు కల్పించాడు. ఆ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది. కొంత టాకీ, ఇంపార్టెరట్ యాక్షన్ సీన్ ఒకటి బ్యాలెన్స్ ఉంది. ఆ యాక్షన్ సీన్ కోసం మా హీరో రూపేష్ స్పెషల్ ట్రైనింగ్ తీసుకుంటు న్నారు. 'లేడీస్ టైలర్' తర్వాత రాజేంద్ర ప్రసాద్ , అర్చన కలిసి నటిస్తున్న చిత్రమిది. వారిద్దరూ ఇందులో అందరినీ ఆశ్చర్యపరుస్తారు. ఓ రెట్రో ఎపిసోడ్ కూడా వాళ్లపై తీశాం. వాళ్ళిద్దరూ 30 ఏళ్ళ క్రితం ఎలా ఉండేవారో ఆ సీన్‌లో అలా ఉంటారు. గోదావరి హృదయాన్ని, అక్కడ అందాన్ని ఆవిష్కరించే ప్రాంతాల్లో చిత్రీకరణ చేశాం. సినిమాలో ఐదు పాటలు ఉన్నాయి. ఒక పాటను రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్ వేసి చిత్రీకరించాం. మిగతా పాటలను గోదావరి ప్రాంతంలో తీశాం. సినిమాలో మంచి మ్యూజికల్ జర్నీ ఉంటుంది. అందుకని, ఇసైజ్ఞాని ఇళయరాజా గారిని తీసుకున్నాం. బలమైన భావోద్వేగాలను ఆవిష్కరించడానికి ఆయన అయితే న్యాయం చేస్తారని మా నమ్మకం అని చెప్పారు.



# ప్రచారం బంద్..
# పంచుడు షురూ..

**మందు, విందులతో ఓటర్లకు గాలం**

**భారీగా డబ్బుల పంపిణీ**

**ఒక్కో ఓటు విలువ రూ.2వేల నుంచి రూ.3వేలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల ప్రచారానికి తెర పడింది. గత నెల రోజులుగా పార్టీ ప్రచారాలతో హోరెత్తిన ప్రాంతాలన్నీ ఒక్క సారిగా మూగబోయాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటల వరకే ప్రచారం నిర్వహించాల్సి ఉంది. ఎన్నికలకు మరో 36 గంటల సమయం మాత్రమే ఉన్నందున ప్రలోభాల పర్వం జోరందుకుంది. ఓటర్లపై మందు, విందులతో పాటు డబ్బుల వర్షం కురుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా చాలా నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొనడంతో ఎలాగైనా గట్టెక్కాలన్న లక్ష్యంతో అభ్యర్థులు ఓటర్లకు గాలం వేసే పనిలో పడ్డారు.

### పోల్ మేనేజ్ మెంట్ పై దృష్టి..

గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి అనేక నియోజకవర్గాల్లో తీవ్రమైన పోటీ ఉంది. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపుకోసం సర్వ శక్తులూ ఒడ్డుతున్నారు. ఎన్నికల ప్రచారానికి తెరపడడంతో అభ్యర్థులు పోల్ మేనేజ్ మెంట్ పై దృష్టి సారించారు. తీవ్రమైన పోటీ ఉన్న నేపథ్యంలో జయాపజయాలు తక్కువ ఓట్ల తేడాతోనే ఉండే అవకాశం ఉంది. దీంతో అభ్యర్థులు తమకు అనుకూలమైన ప్రాంతాలు, వ్యతిరేక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ప్రతి ఓటరు పోలింగ్ బూత్ కు వెళ్లేలా చూసే బాధ్యతల్ని బూత్ కమిటీలకు అప్పగిస్తున్నారు. గత ఎన్నికల్లో ఓటుకు కేవలం రూ.300నుంచి రూ.500వరకు పంచగా ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. హుజూరాబాద్ ఉప ఎన్నికలతో ఓటు రేటు పెరిగింది. దీంతో అన్ని పార్టీలు ఒక్కో ఓటుకు రూ.2వేల నుంచి రూ. 3వేల వరకు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు. దీనికితోడు ఇంటింటికీ మాంసం, మద్యం కూడా పంపిణీ చేస్తున్నారు.

### సంఘాలతో సమావేశాలు..

ఇప్పటికే అన్ని మహిళా సంఘాలు, ఇతర కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించిని అభ్యర్థులు ఓట్లు తమకే వేయాలంటూ వాదా తీసుకున్నారు. మహిళా సంఘాలకు ఉన్న బకాయిలను తీరుస్తామంటూ హామీ ఇస్తున్నారు. బకాయిలో సగం డబ్బులు నేరుగా చేతికి అందించి మద్దతిస్తున్నట్లు తీర్మాన పత్రాలు రాయించుకుంటున్నారు. మంగళవారం పెద్ద మొత్తంలో మందు, మాంసం పంపిణీ జరిగినట్లు ప్రచారం సాగుతోంది. ఇక బుధ, గురువారాల్లో ఇది రెట్టింపు కానుంది. ఇప్పటికే పెద్ద మొత్తంలో అక్రమంగా మద్యాన్ని నిలువ చేసిన అభ్యర్థులు ఓటర్లకు చేర వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎన్నికల వేళ మాంసానికి విపరీతమైన డిమాండ్ పెరిగింది. చికెన్ సెంటర్లలో పార్టీ నాయకుల రద్దీ ఎక్కువైంది. మరోవైపు ఓటర్లకు అవసరమై అన్ని ఏర్పాట్లను అభ్యర్తులు సమకూరుస్తున్నారు.

# గులాబీ మయమైన తొర్రూరు

**వలస పక్షులను తరిమేయాలి**

**భారీ ర్యాలీలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి**



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరు పట్టణం గులాబీ మయమైంది. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన భారీ ర్యాలీలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు ఉషా దయాకర్ రావు పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన మహిళలు, వృద్ధులు, యువకులను ఉద్దేశించిన దయాకర్ రావు మాట్లాడుతూ తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, గతంలో కంటే ఈసారి మెజారిటీ ఎక్కువగా ఇవ్వాలని కోరారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితే మన నియోజకవర్గానికి 10వేల ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే బాధ్యత నాది అని ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే 24 గంటల ఉచిత విద్యుత్, రైతులకు పెట్టుబడి ఇచ్చిన ఘనత మన కేసీఆర్ దే నన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రైతుబంధు, దళిత బంధు, బీసీ బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కంటి వెలుగు, రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇలా చెప్పుకుంటూ పోతే గతంలో గాని, ఇతర రాష్ట్రాల్లో గాని అసలే లేనటువంటి పథకాలు చాలా ఇచ్చుకున్నామన్నారు. కష్టకాలంలో మీ వెంట ఉన్న దయన్నను కాపాడుతారా లేదంటే ఈరోజు అమెరికా నుంచి సూట్ కేసుల్లో డబ్బులు తెచ్చుకొని ఓట్లు కొనాలని చూస్తున్న కాంగ్రెస్ వాళ్ళని కాపాడుతారా మీరే ఆలోచించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి సూచించారు. కరోనా సమయంలో ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఏ ఒక్కసారి కూడా మన కష్టాలను పట్టించుకున్నది లేదన్నారు. కేవలం ఎన్నికల కోసమనే ఇప్పుడు వచ్చి తర్వాత వెళ్లిపోయే వలస పక్షులు వాళ్లు అంటూ మండి పడ్డారు. కానీ మీ దయన్న ఎప్పుడూ మీ మధ్యలోనే ఉంటూ మీ ఆపదల్లోనూ, ఆనందాల్లోనూ మీ తోడుండేవాడన్నారు.

# పద్మశాలీల మద్దతు బీజేపీకే..

## ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో పద్మశాలీలంతా బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావుకు మద్దతుగా నిలువాలని నిర్ణయించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని కేఆర్ గార్డెన్స్ లో మంగళవారం జరిగిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో ఈమేకు తీర్మానం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీకే ముఖ్యమంత్రి పీఠం అంటూ ప్రకటించడంతో ఆ పార్టీకే పద్మశాలీలు పూర్తి మద్దతు తెలుపనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ సభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, డాక్టర్ వన్నాల వెంకటరమణ, వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం బీజేపీ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకన్న, బైరి శ్యామ్, పైడ్ ఆనంద్, అపురూప రజినీష్ నేత ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖను గెలిపించండి

## మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషా శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు, నిరుద్యోగులకు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషా శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ విజయమే లక్ష్యంగా మంగళవారం నగరంలోని శివనగర్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. కొండ సురేఖ ఎమ్మెల్యేగా ఉన్న సమంలోనే తూర్పు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరించారు. ఆ తర్వాత అభివృద్ధి అటకెక్కిందని ఆరోపించారు. తిరిగి కొండా సురేఖను గెలిపించుకోవాల్సిన బాధ్యత తూర్పు ఓటర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శామంతుల శ్రీనివాస్, రావుల విజయరాంచందర్, పట్టూరి సుధాకర్, వెంకన్న, శరత్, కిరణ్, శ్రీధర్, రాధిక శ్రీలక్ష్మి, రాధా సునంద పాల్గొన్నారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించండి

## బీఆర్ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మీ బిడ్డగా ఆశీర్వదించండి.. అండగా నిలిచి ఆదుకుంటానని వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార ముగింపులో భాగంగా మంగళవారం 33వ డివిజన్ పెరుకవాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ ఆధ్వర్యంలో పెరుకవాడలోని గల్లీ గల్లీ తిరుగుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని మాట్లాడుతూ.. 55సంవత్సరాలు కాంగ్రెస్ వారికి అవకాశం ఇచ్చినా పెరుకవాడలో రోడ్లు, మోరీలు వేయడం చేతకాలేదని విమర్శించారు. నేను ఎమ్మెల్యే అయ్యాకే పెరుకవాడలో అన్ని రోడ్లు, మోరీలు పూర్తి చేసుకున్నామన్నారు. ఇక్కడ పుట్టిన బిడ్డగా అన్ని పరిస్థితిలు చూసిన వ్యక్తిగా ఇక్కడ గొప్పగా అభివృద్ధి చేశానన్నారు. విద్య, వైద్యం బాగుండాలి అని 24 అంతస్తుల హాస్పిటల్ నిర్మిస్తున్నామన్నారు. విద్యలో భాగంగా నియోజకవర్గంలో ఏడు గురుకులాలు ఏర్పాటు చేసుకున్నా మన్నారు. కలెక్టరేట్, నూతన బస్ స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్ ఇలా మరెన్నో తెచ్చుకున్నామన్నారు. నన్ను కాపాడుకొని కడుపులో పెట్టుకొని చూసుకున్నది ఈ పెరుకవాడే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, ఎన్నికల ఇంచార్జి వద్దే కోటి, డివిజన్ అధ్యక్షులు మిరిపెల్లి వినయ్,పేరుకవాడ పెద్దలు ముఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com